క్లుప్తంగా

పారిశుధ్యంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్: పారిశుధ్యం మెరుగుపర్చేలా పంచాయతీ సిబ్బంది ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో మంగళవారం కలెక్టర్ పర్యటించారు. పంచాయతీ ఆఫీసులో రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది పారిశుధ్యంపై దృష్టిసారించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితా తయారీలో పొరపాట్లు దొర్లకుండా చూడాలన్నారు. ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఫయాజ్ ఉన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా సేవలు అందించాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాలకవర్గం

ఎలిగేడు/జూలపల్లి: జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంగా నియమితులైన చైర్మన్ గండు సంజీవ్, వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు, డైరెక్టర్లు ఎమ్మెల్యే విజయరమణరావును మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకవర్గం రైతు సంక్షేమమే ధ్యేయంగా సేవలు అందించాలని సూచించారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, డైరెక్టర్లు జక్కని శంకరయ్య, కందుకూరి అంజయ్య, మంద రమేశ్ ఉన్నారు.

బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం



కొలనూర్‌లో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

ఓదెల: మండలంలో బొడ్డెమ్మ వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కొలనూర్‌లో మహిళలు చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు.

కస్తూర్బాల్లో ఆకస్మిక సందర్శన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి, కుందనపల్లి గ్రామాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను మంగళవారం ఎంపీడీవో అలీం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సమయంలో వెళ్లిన ఎంపీడీవో విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అనే విషయాలను ఆరా తీశారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

జూలపల్లి: మండల కేంద్రంలోని న్యూట్రిలియంట్ హైస్కూల్ విద్యార్థి సంగెం సాయితేజ జిల్లాస్థాయిలో కబడ్డీ ఆడేందుకు ఎంపికయ్యాడు. ఎస్‌జీఎఫ్ జోనల్ టోర్నమెంటులో సాయితేజ అండర్–17 కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల కరస్పాండెంట్ కొండ సత్యం అభినందించారు.

అర్హులకు న్యాయం చేయాలి

మంథని: మండలంలోని పుట్టపాకలో జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి కోరారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టపాకలో అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేయకుండానే అర్హులకు అన్యాయం చేశారని ఆరోపించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. తోకల వినోద్, మల్లయ్య, ఓదెలు, గట్టయ్య, రమేశ్, లక్ష్మణ్, పోషాలు, పోషం ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఓదెల: మండలంలోని పెద్దకొమిరలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి స్థానిక హమాలీ సంఘం ఆధ్వర్యంలో రూ.21వేలు అందజేశారు. అలాగే గాజుల కుమార్ క్వింటాల్ బియ్యంతోపాటు రూ.2వేలు అందజేశారు.

మైనర్లకు వాహనం ఇస్తే సీజ్ చేస్తాం

గోదావరిఖని: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్థానిక విఠల్‌నగర్ ఏరియాలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 లీటర్ల గుడుంబా, 18లీటర్ల లిక్కర్, 13నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. సీఐ మాట్లాడుతూ ఇల్లు అద్దెకు ఇచ్చే సమయంలో పూర్తి ఆధారాలు తీసుకోవాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని కోరారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ వారికి వాహనాలు ఇస్తే సీజ్ చేస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని సూచించారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

పెద్దపల్లిరూరల్: నేరాల నియంత్రణకు ప్రజల సహకారం అవసరమని సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు.



గోదావరిఖని: మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

పెద్దపల్లి మండలం బొంపల్లి పంచాయతీ పరిధిలోని మేరపల్లిలో మంగళవారం బసంత్‌నగర్ ఎస్సై స్వామితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనుమతి లేని వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మైదంబండలో



పెద్దపల్లిరూరల్: అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సై

ముత్తారం: మండలంలోని మైదంబండలో పోలీసు కళాకారుల బృందం మంగళవారం చట్టం, మహిళల హక్కులు, ట్రాఫిక్ నిబంధనలు, వరకట్న వేధింపులు తదితర అంశాలపై తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు. ముత్తారం ఎస్సై నరేశ్ మాట్లాడుతూ ప్రతీఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. హెడ్‌కానిస్టేబుల్ మధునయ్య, పోలీస్ కళాబృందం ఉన్నారు.

ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలి

గోదావరిఖని: ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే సతీమణి, సేవాసమితి అధ్యక్షురాలు మనాలీఠాకూర్ ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతీ డివిజన్‌ను అభివృద్ధి చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పేద, మధ్య తరగతి మహిళల కోసం ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా డివిజన్లలో ఉన్న కాంగ్రెస్ మహిళా నాయకులు నిరుపేద మహిళా కుటుంబాలను గుర్తించి పేర్లు నమోదు చేయాలని సూచించారు. వారికి అన్నివిధాలుగా



మాట్లాడుతున్న మనాలీఠాకూర్

అండగా నిలిచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

కేటీఆర్‌ను కలిసిన కోరుకంటి



మొక్క అందిస్తున్న చందర్

గోదావరిఖని: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఆశీర్వాదం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో..

పెద్దపల్లిరూరల్: జాతీయ సేవాసంస్థ (ఎన్ఎస్ఎస్) వలంటీర్లుగా స్వచ్ఛంద సేవలు అందించే యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఇంటర్ నోడల్ అధికారి కల్పన అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో మంగళవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మైత్రేయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలల్లోనూ..

పెద్దపల్లిలోని ట్రినిటి కాలేజీలో జరిగిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి పాల్గొన్నారు. ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులంతా స్వచ్ఛంద సేవలో ముందుండాలని సూచించారు. నీతారెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని పలు వీధుల్లో గాయత్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్, ప్రోగ్రాం అధికారి సమద్ ఉన్నారు.

పీజీ, జూనియర్ కళాశాలలో..

గోదావరిఖనిటౌన్: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థు



గోదావరిఖనిటౌన్: శుభ్రం చేస్తున్న విద్యార్థులు

లు కళాశాలలోని పిచ్చిమొక్కలు తొలగించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి.సురేశ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వై.ప్రసాద్, జిల్లా నోడల్ అధికారి డి.కల్పన, బాలికల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దామెరకొండ శంకర్, ఎన్‌వైపీ కోఆర్డినేటర్ యాదవ రాజు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: శ్రీవాణి కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, వలంటీర్లు, అధ్యాపకులు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్‌కుమార్‌ను సన్మానించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.ఎల్ ఎన్‌రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ భాగంలో విద్యార్థులు సేవాభావం అలవార్చుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జంగపల్లి రాజేశం, లింగమూర్తి, బన్సీలాల్, పూర్ణ చందర్, చంద్రమౌళి, శ్రీనివాస్, జయ, జెరూషా, రుక్మిణి, సంపత్, రాజనర్సు, రాజు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



పరిశీలిస్తున్న డీఈ దేవేందర్

సుల్తానాబాద్: రోడ్డు పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. సుల్తానాబాద్ నుంచి సుద్దాలకు వేసిన రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాల కోసం శాంపిళ్లు సేకరించారు. కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించారా అని తెలుసుకునేందుకు శాంపిళ్లు సేకరిస్తున్నట్లు పంచాయతీరాజ్ డీఈ దేవేందర్ తెలిపారు. పలువురు ఇంజనీర్లు, సిబ్బంది ఉన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మంథని: గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి కరాటే ఎంపిక పోటీల్లో మంథనికి చెందిన షొటోకాన్ కరాటే విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 14ఏళ్లలోపు విభాగంలో తాటిసాయి, రక్షిత్, నాంపల్లి లక్ష్మణ్, వడ్లకొండ శ్రీనిత, 17ఏళ్లలోపు విభాగంలో తోట హాసిని, బేరా ఆదిత్యతేజ, పొట్ల శ్రావణ్‌కుమార్, దుల్ గవ్ దేవాన్ష్, రంగు శ్రీచరణ్ ఎంపికయ్యారు.

అనుమతి లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

గోదావరిఖనిటౌన్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం మంగళవారం రామగుండం మండల విద్యాధికారి ఆరెపెల్లి రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ధనార్జనే ధ్యేయంగా అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతాని ఆయన పేర్కొన్నారు. నాయకులు గొడిసెల ప్రణీత్, వినయ్ పాల్గొన్నారు.

కార్మికులను అయోమయానికి గురి చేయొద్దు

గోదావరిఖని: లాభాల వాటా విషయంలో టీబీజీకేఎస్ నాయకులు అయోమయానికి గురిచేయడం మానుకోవాలని ఐఎన్‌టీయూసీ నాయకులు పి.ధర్మపురి డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుల్లో పట్టుకోల్పోయిన టీబీజీకేఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీపై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. నాయకులు దాస్, సదానందం, హుస్సేన్, మల్లికార్జున్, జగన్మోహన్, సాగర్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రాజయ్య, శ్రీనివాస్, దామోదర్, బాపు, నర్సయ్య, నవీన్‌కుమార్, కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• డైరెక్టర్ 'పా'గా ఐఏఎస్ అధికారిని నియమించాలి

రామగిరి: సింగరేణిలో డైరెక్టర్ 'పా'గా ఐఏఎస్ అధికారిని నియమించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మూల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సెంటనరీకాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని ఆరోపించారు. సమస్యలను కేంద్ర బొగ్గుగని శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

• ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చాలి

ఎలిగేడు: తెలంగాణ ఉద్యకారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి బింగి రాజు కోరారు. తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తకాలను మంగళవారం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తహసీల్దార్ బషీరోద్దీన్, మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా, జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్, కార్యదర్శి అంజలికి వారి, వారి కార్యాలయాల్లో అందజేశారు.

• మహిళల భద్రతపై అవగాహన

రామగుండం: పట్టణంలోని గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, షీ టీం విధి విధానాలు, యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైం అంశాలపై అవగాహన కల్పించారు. రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, షీ టీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న, స్నేహలత, సురేశ్, ప్రిన్సిపాల్ సీహెచ్.మోహన్ హాజరయ్యారు.

• ఉచిత వైద్య శిబిరం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ వైద్య పరీక్షలు చేశారు.

• తహసీల్దార్ ఎదుట వ్యక్తి బైండోవర్

ముత్తారం: మండలంలోని మైదంబండకు చెందిన కండె రమేశ్‌పై కేస్ నమోదు చేసి మంగళవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఓదమ్మ ఇంటి ముందుకు వెళ్లి మంత్రాలు చేస్తావని తిడుతూ అనుచితంగా ప్రవర్తించిన సురేశ్‌పై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

• లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: ఏళ్ల తరబడి కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న కక్షిదారులు ఇరువర్గాలు రాజీ కుదుర్చుకొని వచ్చిన కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో సత్వరమే న్యాయం లభిస్తుందని ఎస్సై శ్రావణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వరకు సుల్తానాబాద్ కోర్టులో పలు కేసుల్లో రాజీ కుదుర్చుకుని, నేరం ఒప్పుకుంటే చిన్న మొత్తంలో జరిమానా విధించి కేసులు కొట్టివేయనున్నటుపేర్కొన్నారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

• ఆలయ అర్చకుడికి సత్కారం

రామగుండం: పట్టణంలోని విద్యుత్‌నగర్ శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ఆభరణాలు చోరీకి గురైన విషయం తెలిసిందే. ఆలయ అర్చకుడు ఏటూరి శ్రావణ్ అనుమానితులపై నిఘా పెట్టి గోదావరిఖనిలోని స్వర్ణకారులకు సమాచారం తెలుపుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాడు. ఆలయంలో ఆభరణాలు దొంగిలించిన ఓ వ్యక్తి గోదావరిఖనిలోని ఓ స్వర్ణకారుడి వద్దకు విక్రయించేందుకు రాగా సదరు వ్యక్తి ఆలయ పూజారికి సమాచారం అందించడంతో హుటాహుటిన వెళ్లి సదరు వ్యక్తిని రామగుండం పోలీసులకు అప్పగించాడు. ఈ చర్యలపై పాలకవర్గం, భక్తులు హర్షిస్తూ మంగళవారం ఆలయ ప్రాంగణంలో అర్చకుడిని సత్కరించారు.

• విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేశ్ కోరారు. మంగళవారం డీఈవో ఆఫీసులో వినతిపత్రం అందించారు.

• వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా మహిళ సాధికారత ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై కోర్డినేటర్ అరుణ అవగాహన కల్పించారు.

• విద్యార్థులకు అభినందన

సుల్తానాబాద్: అంతర్జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో రిషివర్ధన్, హర్షవర్ధన్ కుంపూ స్పారింగ్, కట, విభాగంలో బంగారు పతకాలు సాధించారని ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐపీఎస్ పాఠశాలలో వారిని అభినందించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్‌లో పాల్గొని బంగారు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు.

• ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

గోదావరిఖని: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పిడుగు కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమకారుల ఫోరం 6వ వార్షికోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సన్మానంలో ఉద్యమకారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

• ఈఅండ్ఎం డైరెక్టర్ పదవీకాలం పెంపు

గోదావరిఖని: సింగరేణి సంస్థ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ డైరెక్టర్ సత్యనారాయణరావు పదవీకాలం పెంచుతూ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్‌గా రెండేళ్ల పదవీకాలం పూర్తికావడంతో మరో 11నెలల 6రోజుల పాటు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు.



గోదావరిఖని: రామగిరి మండలం లద్నాపూర్ గ్రామం నుంచి వెళ్తున్న హైవే రోడ్డు ఫోర్ వే లైన్ నిమిత్తం పాత హైవే రోడ్డును తొలగించి మట్టి, కంకర పోసి రోడ్డు వెడల్పు చేశారు. మట్టిరోడ్డు కావడంతో వాహనాల రాకపోకలతో 5నెలలుగా విపరీతమైన దుమ్ము లేచి ఇబ్బంది పడుతున్నాం. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై వెంటనే తారు వేసి దుమ్ము సమస్య లేకుండా చూడాలి. – గొర్రె రవియాదవ్, లద్నాపూర్

సమస్యపై సంప్రదించాల్సిన అధికారి : జాఫర్, ఆర్అండ్‌బీ డీఈ, ఫోన్: 89788 43992

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

కారుణ్య నియామక పత్రాలు అందజేత

గోదావరిఖని: కారుణ్య నియామక పత్రాలను మంగళవారం ఇన్‌చార్జి జీఎం నెహ్రూ అందజేశారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏడుగురు డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జీగురు రవీందర్, అధికారులు అనిల్‌కుమార్, వంశీధర్ పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి జీఎం

లాభాల వాటాపై అబద్ధ ప్రచారాలు మానుకోవాలి

రామగిరి: సింగరేణి కార్మికులకు ఇచ్చే లాభాల వాటాపై కొన్ని యూనియన్లు చేసే అబద్ధ ప్రచారాలు మానుకోవాలని ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ వై.వి.రావు అన్నారు. ఏపీఏ ఏరియాలో బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఏపీఏలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఇతర సంఘాల నాయకులు వారి ఉనికి కోసం ఆరోపణలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. పలు కార్మిక సంఘాలు కార్మికులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, అలాంటి పను



మాట్లాడుతున్న వై.వి.రావు

లు మానుకోవాలని హితవు పలికారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, వైస్ ప్రసిడెంట్ కె.సమ్మయ్య, పిట్ సెక్రటరీ గంగాధర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కుమార్‌స్వామి పాల్గొన్నారు.

ఫిట్టర్ ట్రైనీ పరీక్ష

గోదావరిఖని: స్థానిక టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈపీ ఫిట్టర్ ట్రైనీ (భూగర్భగని) పదోన్నతి కోసం ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. కమిటీ అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు చేపట్టారు. పరీక్షల్లో అర్హత, అనుభవం, సీనియారిటీ ఆధారంగా ఉద్యోగులను ఎంపిక చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కమిటీ అధికారులు ఎస్‌వోటూ జీఎం రామ్మోమోహన్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,



పరీక్ష నిర్వహిస్తున్న అధికారులు

సీనియర్ పీవో హనుమంతరావు, టీటీసీ ఇన్‌చార్జి అశోక్‌రావు పాల్గొన్నారు.

కోల్ ఇండియా క్రీడాకారునికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి తరఫున కోల్ ఇండియా టెన్నిస్ పోటీల్లో పాల్గొని, ఇటీవల మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద రిటైర్డ్ అయిన మెరుగు శేఖర్‌ను తోటి క్రీడాకారులు మంగళవారం సన్మానించారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శేఖర్‌ను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి, బెక్కం రవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బంగారు వెంకటేశ్వర్లు, ఓరం సురేశ్, రవీందర్‌రెడ్డి,



శేఖర్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

రాంచంద్రారెడ్డి, రజాక్, విజయ్, అంజయ్య, టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని: లాభాల వాటాపై ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను టీబీజీకేఎస్ నాయకులు దహనం చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వడ్డేపల్లి శంకర్, మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, చెల్పూరి సతీశ్, పొలాడి శ్రీనివాస్‌రావు, మోదుంపెల్లి రాజేశం, చెలుకలపెల్లి శ్రీనివాస్, వాసర్ల జోసెఫ్, దూట శేషగిరి, బొగ్గుల సాయి, దిడ్డిలక్ష్మణ్, ఉప్పులేటి తిరుపతి, పెంద్రి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలిపే హక్కును హరిస్తున్న కాంగ్రెస్

యైటింక్లయిన్‌కాలనీ: స్వేచ్ఛగా నిరసన తెలిపే హక్కును సైతం కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందని టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆర్జీ–2ఏరియా యైటింక్లయిన్‌కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట నాయకులతో కలిసి దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం వ్యక్తి



గోదావరిఖనిలో దిష్టిబొమ్మ దహనం

స్వేచ్ఛను హరించడమేనన్నారు. టీబీజీకేఎస్ నాయకులు చంద్రయ్య, అనిల్‌రెడ్డి, సురేందర్, శ్రీనివాస్, తిరుపతి, లింగారెడ్డి, రవితేజ, నరేశ్, రాజేశం, నారాయణరెడ్డి, రాకేశ్, సురేశ్ పాల్గొన్నారు.

రామగిరి: సింగరేణి సంస్థలో నికర లాభాలపై 33శాతం వాటా చెల్లించాలని, సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం తగ్గించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సెంటనరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మ్యాదరబోయిన కుమార్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు సంపత్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

28 నుంచి లోక్ అదాలత్

ఎలిగేడు: సుల్తానాబాద్ కోర్టులో ఈనెల 28 వరకు నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తారు. జూలపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని కేసులు ఉన్న వారు రాజీపడి కేసులు పరిష్కరించుకోవాలని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు.